19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 27 ఫిబ్రవరి 2025 పేజీలు : 8


## పలు ఆలయాల్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పూజలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 26 :** మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అహల్య దంపతులు శ్రీ దుబ్బ రాజన్నను దర్శించుకొని, ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దంపతులకు సాదర స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దంపతులు దుబ్బ రాజన్న స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు జీవన్ రెడ్డి దంపతులకు దుబ్బ రాజన్న స్వామి చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. అంతకు ముందు జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ పౌలాస్తేశ్వర స్వామివారిని దర్శించుకొని, ఆలయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక...

## ఓటర్ల తీర్పు ఎటువైపోమరి?




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 26 :** కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు గురువారం పోలింగ్ జరుగనుండగా పట్టభద్రుల ఓట్లర్ల తీర్పు ఎలా ఉండబో తుందోననే ఉత్కంట మొదల య్యింది.ఈ ఎన్నికలో కాంగ్రెస్, బీజేపీ, బి ఎస్ పి అభ్యర్థులు ప్రధానంగా పోటీలో ఉండగా ఇండిపెండెంట్ అభ్యర్థులు అధిక సంఖ్యలో పోటీలో ఉన్నారు. ముందస్తుగా ఎమ్మెల్సీ బరిలో నిలిచేందుకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి, నరేందర్ రెడ్డి ఇండిపెండెంట్ గా పోటీ చేసేందుకు అన్నిరకాల ఏర్పాట్లు చేసుకున్నప్పటికీ అనూహ్యంగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి పోటీచే సేందుకు అవకాశం లభించింది. దీనితో నరేందర్ రెడ్డి ప్లాన్ ప్రకారం పట్టభద్రుల ఓటర్లను ఎన్రోల్ చేయించడంతోపాటు, పట్టభద్రుల ఆత్మీయ సమావేశా లు ఏర్పాటు చేసి ఓటర్లలో తనదైనా ముద్ర వేసుకున్నారు. దీనికి తోడు కాంగ్రెస్ మద్దతు లభించడంతో బలమైన పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్తిగా బరిలో నిలిచినప్పటికి, ఆయన విద్యాసంస్థలతో విద్యార్థుల

2లో

## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

- పోలీస్ అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలి
- ఎన్నికలు నిర్వహణకు 233 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 26 :** జగిత్యాల జిల్లాలో స్వేచ్ఛయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం ఎన్నికల విధుల్లో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బందితో జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ ఫంక్షన్ హాల్లో బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల విధులకు సంబంధించి పోలీసు అధికారులు, సిబ్బందికి ఎన్నికల ప్రాముఖ్యతను వివరిస్తూ, ఎన్నికల విధులు ఏవిధంగా పకడ్బం దీగా నిర్వహించాలని, సిబ్బంది చేయవలసిన, చేయకూడాని విధుల గురించి జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా వివరించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ గతంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని, అదే స్ఫూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాన్ని ఎట్టి పరిస్థితుల లోనూ వదిలి వెళ్లరాదన్నారు. ఓటు హక్కును వినియోగించు కోవడానికి వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా ఉండాలని, అనవసర విషయాలు చర్చించవద్దన్నారు. పోలింగ్ జరుగు తున్న సమయంలో పోలింగ్ ప్రశాంత వాతావరణానికి భంగం కలిగే ఏ చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూతులోనికి తీసుకువెళ్లారాదని, సెల్ఫీలు దిగడం నిషేధమన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత ఉన్నతాధికారాలు ఆదేశాలు లేనిదే ఎవ్వరూ కూడా తమ విధుల నుండి వెళ్లరాదన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తా మన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కాగా అమలు చేస్తామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ టానికి ఆస్కారం ఉన్న వెంటనే సంబం ధిత యస్.హెచ్.ఒ.లకు,రూట్ మొబైల్ అధికారికి సమాచారం అందిం చాల న్నారు. ఎట్టి పరిస్తుతుల్లోనూ అనా థరైజ్డ్ పర్సన్స్ పోలింగ్ స్టేషన్ లోనికి వెళ్లారాదని సూచించారు. జిల్లాలో మొత్తం (71) పోలింగ్ కేంద్రాల్లో గ్రాడ్యుయేట్స్ మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్ని కల పోలింగ్ జరుగుతుందని, దీనికి

2లో

## గోదావరి పుణ్యస్నానాలు, కోటేశునికి ప్రత్యేక పూజలు

- శివరాత్రి పర్వదినం భక్తులతో కిటకిటలాడిన కోటిలింగాల శైవ క్షేత్రం
- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్అడ్లూరి
- ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసుల చర్యలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 26 :** మహాశివరాత్రి పర్వదినం పుర స్కరించుకొని జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంకోటిలింగాల పవిత్ర గోదావరి తీరం,శ్రీపార్వతి కోటేశ్వర స్వామి శైవక్షేత్రం బుధ వారంభక్తులతో కిటకిటలాడింది.ఉదయత్పూర్వం నుండే భక్తులు గోదావరి పుణ్యస్నానాలకు,శ్రీ కోటేశ్వరస్వామి దర్శనానికి పోటెత్తారు. పలు వాహనాల్లో భక్తులు వెల్గటూర్ రాష్ట్ర రహదా రి నుండి 3 కి, మీ దురంలోని కోటిలింగాలకు రావడంతో రహ దారి వాహనాల రాకపోకలతో క్రిక్కిరిసిపోయింది. గతంలోవెల్గటూర్, కోటిలింగాల రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొన్న దృష్ట్యా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ ముంద స్తు ఆదేశాలతో ధర్మపురి సిఐ రామనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక చొరువ తీసుకొని ట్రాఫిక్ సమస్య తలెత్త కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. వాహనాల రాక పోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా పెద్దఎత్తున పార్కింగ్ ఏర్పాటుచేసిట్రాఫిక్ క్రమ బద్ధీకణ చర్యలు చేపట్టడంతో వాహనదా రులు సంతోషం వ్యక్తంచేశారు. గోదావరిస్నానాల అనంతరం శ్రీ కోటేశ్వరస్వామి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలోబారులుతీరి స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. నూతనంగా

2లో

## ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

- బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 26 :** మెదక్, ఆదిలాబాద్ నిజామాబాద్, కరీంనగర్ పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం జగిత్యాల జిల్లాలోనీ వివేకానంద స్టేడియం గ్రౌండ్ లో బ్యాలెట్ బాక్సులను డిస్ట్రిబ్యూషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ బాక్సులను డిస్ట్రిబ్యూషన్ ను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని అన్ని పోలింగ్ స్టేషన్లో వద్ద 144 సెక్షన్ తోపాటు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామని, జిల్లాలో మొత్తం 71 పోలింగ్ స్టేషన్లు ఉండగా 51 పోలింగ్ స్టేషన్లు గ్రాడ్యుయేట్స్ కాగా, 20 పోలింగ్ స్టేషన్స్ టీచర్స్ కాగా 18 కామన్ పోలింగ్ స్టేషన్లో ఉన్నాయని తెలిపారు. గ్రాడ్యుయేట్స్ 35,280 మంది ఉన్నారని, టీచర్స్ 17069 మంది ఉన్నారని తెలిపారు. గురువారం ఉదయం 8:00 నుండి సాయంత్రం 4:00 వరకు పోలింగ్ జరుగుతుందని, 12 సెక్టర్స్ రూట్లో పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం



**మొదటి పేజీ తరువాయి...**సంబంధించి (233) మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. పటిష్టమేనా ఎస్కార్ట్ తో పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుంది (12) రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, ఇద్దరు డిఎస్పిలతో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , (6) సీఐలతో స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, ఎస్.ఐ లతో (18) పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీంరావు, డిఎస్పీలు రఘు చందర్, రాములు,ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, సిఐలు వేణుగోపాల్, రవి, రామ్ నరసింహారెడ్డి, సురేష్, రవి, ఆర్ఐ లు వేణు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ యువసేన వారి సేవలు మరువలేనివి

**-బిజెపి నాయకులు చందుపట్ల సునీల్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 26 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని చత్రపతి శివాజీ యూత్ వారి సేవలు మరువరానివని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంగడి బజార్లో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలను చత్రపతి శివాజీ యూత్ జంగేపల్లి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా శివుని వద్ద టెంకాయ సమర్పించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల నుండి వివిధ గ్రామాల నుండి చిన్నారులు తమ నృత్య ప్రదర్శనలను చేసి పలువురి మనలను పొందారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ చత్రపతి శివాజీ యూత్ వారు ఎందరికో ప్రాణదాతలు అయ్యారని పేర్కొన్నారు. ఎవరైనా ఆస్పత్రిలో ఉంటే వారికి రక్తం అవసరమైతే అర్ధరాత్రి అయిన వెళ్లి రక్తదానం చేసిన సంఘటనలు ఎన్ని ఉన్నాయని అన్నారు. ప్రతి దసరా ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతను ఏర్పాటు చేసి కనివిని ఎరగని రీతిలో పెద్ద ఎత్తున దాని నిమజ్జనం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టడం అర్హనీయమని స్పష్టం చేశారు. అలాగే డ్యాన్స్ కార్యక్రమాలలో పాల్గొన్న చిన్నారులకు మెమొంటోలను ప్రముఖుల చేతి మీద అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, మత్స్యగిరి రాము, కోయడ సతీష్, మట్ట శంకర్,జంగేపల్లి పెద్ద శ్రీనివాస్, మల్లారపు అరుణ్ కుమార్, జంగేపల్లి అజయ్, గన్నెవరపు రవి, పిల్లి శేఖర్, నీలం సరిత, గడప కృష్ణమూర్తి, లల్లు, శ్యామ్లాల్, తోపాటు పుర ప్రముఖులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# గోదావరి పుణ్యస్నానాలు, కోటేశునికి ప్రత్యేక పూజలు

**మొదటి పేజీ తరువాయి...** స్నాన ఘట్టాలవద్ద , దుస్తులు మార్చుకునే గదులు నిర్మించడం తో మహిళలకు ఎంతగానో ఉపయోగ పడ్డాయి.గతంలో కంటేఈమహా శివరాత్రి ఉత్సవాలకు మెరుగైన ఏర్పాట్లు చేయడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలు గలేదని చెప్పవచ్చు. మెరుగైన ఏర్పాట్లు చేసిన ఆలయ కార్యని ర్వాహకులు ప్రచారం చేపడితే మరింత భక్తుల తాకిడి పెరిగేది, కనీసంగోడపత్రికలు, కరపత్రాలు, ఎలాంటిప్రచారంచేయ కపోవడం విచారకరం. ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ ఉదయత్ పూర్వమే కోటి లింగాల శ్రీ కోటేశ్వం ́స్వామి సన్నిధికి చేరుకొని స్వామివారికి అభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వ హిం చారు. స్థానిక ఎస్ ఐ ఉమా సాగర్ దంపతులతోపాటు పలు వురు ఎస్ ఐ లు శివరాత్రి పర్వ దినం సందర్భంగా ఉదయత్ పూర్వమే కోటేశ్వరస్వామికి అభి షేక పూజలు నిర్వహించారు. మండలంలోని చుట్టు పక్కగ్రామ ప్రజల తోపాటుసుదూం ́ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో కోటిలింగాల శైవక్షేత్రం జనసంద్రంగా మారింది. భక్తుల శివనామస్మరణతో ఆలయ పరి సరాలుమారుమోగాయి. మండలం లో మత్తునూర్ గ్రామంలో ముక్తేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాల్లో ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలునిర్వహిం చారు వెంకటాపూర్ గ్రామంలోస్వయం భూ కట్టారాజేశ్వర స్వామి ఆల యం లో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి, భక్తులు స్వామికి అభిషేక పూజాధికాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వెల్గటూర్ పెద్దవాగు సమీపంలో గంగమ్మ ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో భక్తులు శివరాత్రి పర్వ దినం సందర్బంగా శైవ ఆలయా ల్లో పూజలు నిర్వహించి,ఉపవా స దీక్షలు పాటించి భక్తి చాటుకు న్నారు.

# నేడే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక...ఓటర్ల తీర్పు ఎటువైపోమరి?

**మొదటి పేజీ తరువాయి...** తల్లిదండ్రులను ఫీజుల విష యంలో ఇబ్బందిపెట్టారని పలురకాల ఆయనపై ప్రత్యర్థు లు ఆరోపణలు చేయడం కొంత ఇబ్బంది కరంగామారింది.అయి నా స్వయాన ముఖ్యమంత్రి రంగంలోకి దిగి ఆయనకు మద్దతుగా ప్రచారం చేయడం, పార్టీపరంగా ఏర్పడ్డ ఇబ్బందు లు తొలగిపోవడం తో నరేందర్ రెడ్డి ప్రభుత్వ మద్దతుతో,సుపరి చిత వ్యక్తిగా గట్టిపోటి ఇస్తారన్న దీమా వ్యక్తమౌ తుంది.బీజేపీ అంజిరెడ్డిని ఎమ్మెల్సీ బరిలో నిలుపడం ఆయనకు కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు ఎమ్మెల్యేలు, నాయకులు అండగా నిలువడం, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉండడంతోపాటు పార్టీకి పెరుగుతున్న ఆధరణ తోడుకావడంతో అంజిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికలో గట్టిపోటి ఇవ్వను న్నట్లు అంచనాలున్నాయి. ప్రొఫెసర్ ప్రసన్నకుమార్ బి సి వర్గానికి చెందిన వ్యక్తిగా బి ఎస్ పి నుండి ఎమ్మెల్సీగా బరి లో నిలిచారు.ఆయన బిసి క్యాడర్ తోపాటు, తనదైనా శైలిలో ప్రసంగాలతో పట్టభద్రు లను ఆకట్టుకొనే ప్రయత్నం లో కొంత సక్సెస్ అయ్యారని చెప్ప వచ్చు.కరీంనగర్ కు చెందిన యాదగిరి చంద్రశేఖర్ రావు కూడా తనకున్న పరిచయాలు, అనుభవంతో ప్రచారంలో ముందుకెళ్లారు. ప్రచారానికి వెళ్లిన సమయంలో ఆయనకు కారు ప్రమాదం జరిగి ఎన్నికల్లో ఎక్కువ ప్రచారం సమయం కేటాయించే పరిస్థితి లేకపోవ డం ఆయనకు కొంత ఇబ్బందిగా మారింది. అలాగే మాజీ కరీంనగ ర్ కార్పొరేట్ చైర్మన్ రవీందర్ సింగ్ తది తర ఇండిపెండెంట్లు బరిలో నిలిచినా పట్టభద్రుల ఓటర్ల చూపు వి, నరెందర్ రెడ్డి, అంజిరెడ్డి, ప్రసన్నకుమార్లపైనే ఎక్కువ ఉన్నట్లుస్పష్టమౌతుంది. ఈ ముగ్గురు అభ్యర్థులకు సంబందించిన క్యాడర్ తామం టే తామే గెలుస్తామని అంచనాలు వేసుకొంటున్నారు. పట్టభద్రులైన ఓటర్లు మాత్రం ఎటువైపు మొగ్గుచూపుతారనేది ప్రశ్నర్థక మనే చెప్పాలి. ఎమ్మెల్సీ పరిధి పెద్దది కావడం ఓటర్లను అందరిని కలిసే వీలు లేక పోవడంకూడా అభ్యర్థుల ఓటమి గెలు పులపై ప్రభావం చూపే అవకాశం ఉంది.ప్రధానపార్టీలనుండి పోటీచేస్తు న్న అభ్యర్థులుఓటర్లకుడబ్బులు ఎర చూపిఓట్లుదండుకోవడానికి ప్రయత్నిస్తు న్నట్లు వార్తలుగుప్పు మనడంతో ఇది ఎంతవరకు నిజం అనేది చెప్పలేని పరిస్థితి. డబ్బు ప్రభావం తో కూడా అభ్య ర్థుల భావితవ్యాలు మారే అవ కాశం లేకపోలేదు. ఏదీ ఏమైనా నేడు జరిగే ఎన్నికల పోలింగ్ లో ఎవరివైపు పట్టభద్ర ఓటర్లు నిలు స్తారో,ఎవరిని శాసన మండలికి పంపుతారో నేటి పోలింగ్ లో ఓటర్లు తేల్చనున్నారు. పట్టభ ద్రులైన విద్యావంతులు ఏ మే దావిని శాసన మండలికి పంపు తారో మార్చి 3 వరకు వేచిచూ డాలి.

# హెల్పింగ్ హాండ్స్ వారి సేవలు మరువరానివి





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 26 :** హెల్పింగ్ హాండ్స్ వారి సేవలు మరువరానివి అని పలువురు వక్తలు వ్యాఖ్యానించారు. శివరాత్రిని పురస్కరించుకొని మహా దానం పేరా సుమారు 100 మందికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకు లను హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు నారగోని సతీష్ ఆధ్వర్యంలో కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం రాత్రి అందజేయడం జరిగింది.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, స్థానిక ఎస్సై కొట్టే ప్రసాద్, తోపాటు మచ్చగిరి రాము, పిల్లి శేఖర్, మట్ట శంకర్, రంగు సత్యం పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, జంగిపల్లి అజయ్, అనవేన లక్ష్మి రాజం, నల్లవెల్లి శంకర్, మల్లారపు అరుణ్ గుర్రం లక్ష్మీ మల్లు, పొన్నగంటి రాయనరసు, కొండ వెంకటేష్, జంగే పెల్లి పెద్ద శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు సుమారు 50 వరకు



కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని అలాగే వివిధ అనారోగ్యాలతో బాధపడుతున్న వారికి సహాయ సహకారాలు అందిం చడం జరిగింది.కరోనా సమయంలో కరోనా బాధితులకు దగ్గర నుండి తమ వంతుగా బియ్యం నిత్యావసర సరుకులు వారి ఇండ్లకు వెళ్లి అందజేయడం జరిగిందని అటువంటి సేవలు ఎవరు కూడా మరిచిపోరని అన్నారు. 2018లో ప్రారంభమైన హెల్పింగ్ హాండ్స్ ఇప్పటివరకు ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలను పొం దాలని పేర్కొ న్నారు. అలాగే హెల్పింగ్ హాండ్స్ వారు చేపడుతున్న సహాయ సహకారాలకు తమ వంతుగా పూర్తిగా సహాయం అందిస్తామని అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందరం అందజేస్తా మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడగోని విజయ్, మల్యాల విజయ్, గీస గోని శ్రీనివాస్, గుమ్మడి ప్రకాష్, మల్యాల రమేష్, మల్యాల నరేష్, మిడివెల్లి రఘు, తదితరులు పాల్గొన్నారు .వీరితోపాటు జంగేపల్లి అజయ్, బొజ్జ నరసింహ చారి, జంగిలి పోచాలు, గుమ్మడి రఘు సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్, కోలేటి మహేష్ , మేడగోని సాయి, ఈరగోని సాయి, లల్లు, వడ్లకొండ తిరుపతి అందమైన కొండయ్య,తదితరులు పాల్గొన్నారు.



# కేరళ హైస్కూల్‌లో ఫేర్వెల్ పార్టీ హంగామా



**చురకలు ప్రతినిధి,కోరుట్ల ఫిబ్రవరి, 26 :** కోరట్ల పట్టణం లోని ఐలపూర్ రోడ్ లో గల కేరళ ఇ/మీ హైస్కూల్ లో 2024-25 పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం చాలా అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లొ ముఖ్య అతిధి గా పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు , ఎస్ ఐ ఆఫ్ పోలీస్ శ్రీకాంత్ ప్రత్యేక అతిధి గా పట్టణ వైద్య నిపుణులు డా. రమేష్ న్యూలైఫ్ లైన్ హాస్పిటల్ , గెస్ట్ ఆఫ్ ఆనర్ గా రామకృష్ణ డిగ్రీ కళా శాల కరస్పాండంట్ గాడి పల్లి అంజయ్య ,పట్టణ పిఆర్‌బిఎం, అరునోదయ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పోతని ప్రవీణ్, మహమూద్ రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రీన్ వుడ్ కరస్పండెంట్ మొయిజ్, రిటైర్డ్ పిఇటీ వెంకటరెడ్డి గంగాధర్ పాల్గొని విద్యార్థులు తమ భవిష్యత్ ని ఎలా తీర్చిదిద్దుకోవాలో వివరించారు, ఈ కార్యక్రమం లొ సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మార్చ్ 2025 లొ జరగబోయే పదవ తరగతి బోర్డు పరీక్షలకు ఎటువంటి భయభ్రాంతులకి లోనుకాకుండా పట్టుదలతో చదివి పరీక్షలని వ్రాయాలని, పాఠశాలకు మరియు తల్లితండ్రులకి మంచి పేరు తీసుకురావాలని, ఎలాంటి పోటీ పరీక్షలలోనైనా సరే నెగ్గాలంటే యువతను ముఖ్యంగా పాడు చేస్తున్న డ్రగ్స్ &మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని మరియు తల్లితండ్రులు కూడా పిల్లలపై నిరంతర పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి తప్పుదారి లోకి వెళ్లకుండా శ్రద్ధ వహిస్తూ అవసరమైన సందర్భంలో సున్నితంగా హెచ్చరిం చాలని అప్పుడే విద్యార్థులు జీవితంలో ఉన్నత విజయాలను సాధించగలరని తెలియజేశారు,కేరళ హైస్కూల్‌లోనే గత కొన్ని సంవత్సరాలుగా భోదిస్తూ ఇటీవలే ప్రభుత్వ ఉపాధ్యాయులుగా, ఉద్యోగులుగా ఎంపికైన విశ్వనాధ్, కుసుమ నరేష్, రవళి, మధు, రమ, శృతి మరియు కేరళ హై స్కూల్ కరస్పాండంట్ కూతురైనా మరియమ్ ఫాతిమ ఈమధ్యే విడుదలయినా జూనియర్ లెక్చరర్ (గెజిటెడ్) జూవాలాజి లెక్చరర్‌గా ఎంపికైనారు యువతకి ఆదర్శంగా నిలిచినా వీరందరిని ఈ సమాశ సభకువిచ్చేసిన ముఖ్య అతిథుల చేతులమీదుగా శాలువాలతో, పూల మాలలతో సత్కరించారు,ఈ కార్యక్రమం లో పాఠశాల చిన్నారులు ఆధ్యంతం అనేకరకాలైన సాంస్కృతిక కార్యాకమాల తో ఎంతగానో అందరిని అలరించారు. ఈ కార్యక్రమం లో కేరళ హైస్కూల్ కరస్పాండంట్ ఎం.ఏబారి,ప్రిన్సిపాల్ సెలీన్ బారీ,చైర్మన్ ఎం.ఏహాది పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఫిబ్రవరి 26 :** నేడు జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలోని మౌళిక వసతులను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ వీర్ సింగ్, సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా శివరాత్రి వేడుకలు

**చురకలు విలేకరి, మల్లాపూర్, ఫిబ్రవరి 26 :** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో శివరాత్రి వేడుకలను బుధవారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకార్చనలు తదితర ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు. కాగా పలు ఆలయాల్లో శివపార్వతుల కల్యాణం నిర్వహించి హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# శివనామస్మరణతో మారుమోగిన కోటిలింగాల

**-వేకువజాము నుంచే భక్తుల రద్దీ**
**-గోదావరిలో భారీగా భక్తుల పుణ్య స్నానాలు**
**-పార్వతీ కొటేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి ప్రత్యేక పూజలు**





**చురకలు విలేకరి, వెల్గటూర్, ఫిబ్రవరి 26 :** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శివాల యాలు కిటకిటలాడాయి. ముఖ్యంగా వెల్గటూర్ మండలంలోని కోటిలింగాల శ్రీ పార్వతీ కోటేశ్వర స్వామి ఆలయం శివనామ స్మరణతో మారు మోగింది. వేకువ జామునుంచే భక్తులు పోటెత్తారు. గోదావరిలో స్నానాలు ఆచరించడానికి భారీ సంఖ్యలో ప్రజలు తరలొచ్చారు. జనసందోహంతో గోదావరి తీరం కళకళలాడింది. అలాగేమండలంలోని శివ భక్త ఆంజనేయ స్వామి ఆలయం, శ్రీ అమరేశ్వర స్వామి ఆలయం, ముత్తునూర్ ముక్తేశ్వర స్వామి ఆలయం, వెంకటాపూర్ లోని కట్ట రాజేశ్వర స్వామి ఆలయాల్లో వేకువ జామున ఆలయాలకు చేరుకోని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే భక్తుల వాహనాలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ధర్మపురి సిఐ రాం నర్సింహారెడ్డి,ఎస్ఐ ఉమా సాగర్ ల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.గోదావరి లో స్నానాలు ఆచరించే భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా గజ ఇతగాళ్లను ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్యాధికారి స్వరూప ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

**కోటిలింగాలలో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు....**

మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని వెల్గటూర్ మండలం లోని కోటిలింగాల శ్రీ పార్వతీ కోటేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎం ఎల్ ఏ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉదయం ప్రాథకాలం నే ఆలయ గర్భ గుడిలో అభిషేకం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి కి ఆలయ ఈఓ కాంత రెడ్డి, ఆధ్వర్యంలో అర్చకులు, సంజీవ్ శర్మ,నాగరాజు శర్మ, అన్వేష్ శర్మ లు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.ప్రత్యేక పూజల అనంతరం స్వామీ వారి తీర్థప్రసాదాలు అందజే శారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్ శేఖర్,ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి అన్నమనేని శ్రీనివాసరావు,వివిధ శాఖల అధికారు లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, వెల్గటూర్ మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,పార్టీ జిల్లా నాయకులు గంధ్ర శ్రీకాంత్ రావు,యూత్ అధ్యక్షుడు పుదరి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లూ పాక ప్రవీణ్, గుమ్ముల వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న హెడ్ కానిస్టేబుల్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 26 :** పెంబట్ల దుబ్బ రాజన్న స్వామి జాతరలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాజు మానవత్వాన్ని చాటుకున్నారు. దుబ్బరాజన్న స్వామి దర్శనానికి వచ్చిన ఓ వికలాంగుడు దర్శనం చేసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటుండగా, గమనించిన హెడ్ కానిస్టేబుల్ రాజు ఆ వ్యక్తి దర్శనం చేసుకోవడానికి వీలు లేని విధంగా ఉండడంతో ఇది గమనించిన హెడ్ కానిస్టేబుల్ రాజు తన భుజాలపై వికలాంగుడికి ఎత్తుకొని దేవుడి దర్శనం చేయించారు.మానవత్వంతో అతని పక్కకు వెళ్లి, ఆ వికలాంగుని భుజాలపై ఎత్తుకొని స్వామి దర్శనానికి తీసుకెళ్లారు.ఈ సహాయం వలన ఆ వ్యక్తి ఎంతో ఆనందంతో స్వామి దర్శనాన్ని పొందగలిగాడు.అక్కడ ఉన్న స్థానికులు హెడ్ కానిస్టేబుల్ రాజు అభినందించారు.

# ఆలయ పునఃనిర్మాణానికి విరాళం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 26 :** మెట్ పల్లి పట్టణంలోని శ్రీ శివభక్త మార్కండేయ ఆలయ పునః నిర్మాణానికి పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది రాంపల్లి జగన్ తండ్రి రాజనందం గురువారం రూ.25,116 విరాళాన్ని అందించి శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులకు రాంపల్లి రాజానందం రూ.25,116లను అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘ అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం, నాయకులు జోగ నరేష్, ఓజ్జెల శ్రీనివాస్, పసునూరి శ్రీనివాస్, చాట్ల గణేష్, ధ్యావన పెల్లి గణేష్, శివ, నాగరాజు, భాస్కర్, సత్యనారాయణ, హన్మాండ్లు, చిన్న చిన్నయ్య, రమణ, శ్యామ్, వివేకానంద్, గంగారాం, శ్యామ్, సత్యనారాయణ, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**-ఓంకారేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 26 :** మెట్ పల్లి పట్టణంలో బుధవారం మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని పలు శివాలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని ప్రముఖ ఆలయమైన ఓంకారేశ్వరస్వామి ఆలయంలో భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మైలారపు లింబాద్రి, పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు. వాసవిమాత ఆలయ అధ్యక్షుడు చాడ సురేష్, సేవాదళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**చురకలు విలేకరి, కోరుట్ల, ఫిబ్రవరి 26 :** కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మేడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల, రాయికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల (బాలుర) లోని ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు సమర్థవంతంగా



నిర్వహించాలని సిబ్బందికి పలు పోలింగ్ కేంద్రాలలో సూచనలు చేశారు. రేపటి పోలింగ్ నిర్వహణ కోసం పూర్తి స్థాయిలో అన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పోలీస్ స్టేషన్లో వద్ద బిఎన్ఎన్ఎస్ యాక్ట్ (144) సెక్షన్ అమల్లో ఉంటుందని ఎవరైనా సరే ఎన్నికల నియమవళిని తప్పనిసరి సరిగా పాటించాలన్నారు.నేడు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహణ జరుగుతుందన్నారు.ప్రతి ఒక్క పట్టభద్రులు ఉపాధ్యాయులు టీచర్స్ తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకువాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి, ఎమ్మార్వో ఇట్యాల కిషన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**చురకలుప్రతినిధి,కమాన్‌పూర్ ఫిబ్రవరి 26 :**

శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రం ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ఆవిష్కరించారు.మార్చి 9 వ తేదీ నుండి 14 వ తేది వరకు జరుగనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య వారి ఛాంబర్ నందు విడుదల చేశారు.మొదటి రోజు నుండి అభిషేకం, వార్షిక బ్రహ్మోత్సవాల ప్రారంభ కార్యక్రమము, ప్రతిరోజూ సహస్ర నామార్చన, సేవా కాలం, ద్వాజారోహణం, శ్రీవెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం, స్థాళీ పాకము, సుధర్శన హెూమము, వసంతోత్సవం, సదస్యం, భేరి పూజా, డోలోత్సవము, గరుడ సేవ, పుత్రకామేష్టి, రతోత్సవము, సహస్ర దీపాలంకరణ, పూర్ణాహుతి, పుష్కరిణిలో చక్రస్నానం, అవభృతము మరియు అన్నప్రసాద వితరణ తదితర కార్యక్ర మాలు నిర్వహించడం జరుగుతుందని వేద పండితులు జగన్నాధ ఆచార్యులు తెలిపారు.ఈ వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమాలకు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఉద్యోగులపై నిండుగా ఉండి



సింగరేణి సంస్థ మంచి ఉత్పత్తి ఉత్పాదకత సాధించి ఉద్యోగులు సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంక టయ్య కోరుకున్నారు.ఈ కార్యక్రమము లో ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, డీజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, డీజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం (ఐఇ) మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, జెఇ సివిల్ రాధాకృష్ణ మరియు నాయకులు రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడి వ్యక్తి మృతి

**- సైకిల్ ను డీ కొట్టిన టాటా ఏసీ ట్రాలి**

**- జూలపల్లిలో ఘటన**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, ఫిబ్రవరి 26 :** మండలంలోని జూలపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తీవ్రంగా గాయాల బారిన పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. శివరాత్రి పర్వదినం వేళ మృతుని కుటుంబంతో పాటు గ్రామంలో విషాదచాయలు నెలకున్నాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కమాన్ పూర్ మండల కేంద్రం నుండి యైటింక్లైన్ కాలనీకి వెళ్తున్న టాటా ఏసీ ఆటో ట్రాలీ వాహనం జూలపల్లి గ్రామంలోని మల్లిఖార్జున నగర్ మూలమలుపు వద్ద సైకిల్ పై ఇస్త్రీ బట్టలతో ఎదురుగా వస్తున్న బొడ్డుపెల్లి రాయమల్లు(51) అనే వ్యక్తిని డీకొంది. ఈ ప్రమాదంలో



రాయమల్లు శరీరంలోని పలు చోట్లతో పాటు తలకు బలమైన గాయమైంది. ప్రమద విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు చికిత్స కోసం గోదావరిఖని లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు సూచించారు. ఈ మేరకు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని వెల్లడించారు. మృతుడికి భార్య కనకమ్మ, కుమారుడు పూర్ణచందర్, కుమార్తెలు స్వప్న, రజితలు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కమాన్ పూర్ ఎస్ఐ కొట్టె ప్రసాద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బుధవారం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రాయమల్లు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్రెడ్ ప్యాకెట్‌లు పంపిణీ

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 26 :**

కంటి ఆపరేషన్లు చేసుకున్న వారికి ముత్తారం మండలం బ్రెడ్లను పంపిణీ చేశారు.లక్కరం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ , రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా 30మందికి ఆపరేషన్ జరిపించి ఉచిత బస్ రవాణా కల్పించి లక్కరం గ్రామానికి తీసుకెళుతుండగా కల్వ గ్రామం వద్ద కలవడం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షులు



మొలుమూరి శ్రీనివాస్,డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి,వారిని పలకరిస్తూ ఆపరేషన్ జరిగిన విధానాన్ని, యోగ క్షేమాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఆపరేషన్ చేయించుకున్న వారికి లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి బ్రెడ్ ప్యాకెట్స్ అందజేయడం జరిగింది.అనంతరం ఆపరేషన్ చేయించుకున్న వారు మరియు వారి కుటుంబ సభ్యులు అన్ని వసతులు ఉచితంగా కల్పించి కంటి ఆపరేషన్ చేయించిన లయన్స్ క్లబ్ సభ్యులకు మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణు మూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముతారం మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, లయన్స్ క్లబ్ సభ్యులు ఆసం తిరుపతి,పరంకుశం శ్రీనివాస చారి, తీగల శ్రీధర్ మరియు మాజీ ఎంపీటీసీ మెట్టు కిష్టయ్య, రెండ్ల కుమారస్వామి,తాటి రవీందర్,బండి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఫిబ్రవరి 26 :** కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం మహాశివరాత్రి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు గోపూజ, పల్లకిసేవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నాగరాజు రమేష్, ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## జాతర క్యాంపు పరిశీలించిన ఆర్టిసి అధికారులు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 26 :** మెట్ పల్లి పట్టణంలో బస్టాండ్లో వేములవాడ జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన జాతర క్యాంపును బుధవారం కరీంనగర్ జోనల్ ఈడి ఖుస్రుఖాన్, రీజినల్ మేనేజర్ రాజులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ జాతరకు వెళ్లే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆర్టిసి ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేశామన్నారు. భక్తులు ఆర్టీసి బస్సుల్లోనే జాతరకు వెళ్లాలని, ప్రైవేట్ వాహనాల్లో వెళ్లవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి డిపోమేనేజర్ దేవరాజు, డిసి నౌసిలాల్, వై.రజిత, సురేష్, ప్రవీణ్, మురళి, రవీందర్, మహేష్, మంజుల, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం మండలం శైవక్షేత్రాల్లో ప్రభుత్వ విప్ అడ్లూరి ప్రత్యేక పూజలు





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 26 :** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలం మేడారం, రచ్చపెల్లి, కటికెనపెల్లి తదితర గ్రామాల్లోని శివాలయాలను బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించి పరమ శివుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసీఆశీర్వదించగాఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మా నించారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శివయ్యా.... నీ చల్లని చూపు మంథని ప్రజలపై ఉండుగాక

**-బిక్షేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీపాద ట్రస్ట్ శ్రీను చైర్మన్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 26 :** తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం మంథని పట్టణం బిక్షేశ్వర స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాదేవుని ఆశీస్సులతో మంత్రపురి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజలంతా ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఆయన సూచించారు. మంథని నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి పర్వదిన పండుగ శుభాకాంక్షలు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, టౌన్ అధ్యక్షుడు పోలు శివ, మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, జిల్లా మీడియా ఇన్చార్జి అరెల్లి కిరణ్, ఎన్ ఎస్ యూ ఐ మంథని అధ్యక్షులు కెక్కర్ల సందీప్,ఎన్ ఎస్ యూ ఐ మంథని మండల అధ్యక్షులు జంజర్ల శైలేందర్, జిల్లా ఎన్ఎస్యూఐ జనరల్ సెక్రెటరీ ఆర్ల విఖిల్, యూత్ కాంగ్రెస్ నాయకులు పెరుగు తేజ, సురేష్, రేపాక శ్రీకాంత్, మంత్రి వ్యక్తిగత సహాయకులు చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

# అనుమతులు లేకున్నా హడావిడిగా సీసీ రోడ్డు నిర్మాణం

**చురకలు విలేకరి,ముస్తాబాద్, ఫిబ్రవరి 26 :**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఎగువ మానేర్ కుడికాలువ పై సిసి రోడ్డుకు ఇరిగేషన్ న్అధికారుల అనుమతులు లేనప్పటికీ హడావిడిగా సిసి రోడ్డు నిర్మాణం చేస్తున్నారు. ఆ ప్రాంత రైతులు కొంతమంది సిసి రోడ్డు వద్దని వ్యతిరేకించినట్లు ఆరోపణలు ఉన్నాయి కొంతమంది వ్యక్తుల సౌభల్యం కొరకు సీసీ రోడ్డు వేస్తున్నట్లు ప్రజలు ముచ్చటిస్తున్నారు. పట్టణంలోని మురుగునీరు అంత కాలువలో కలవడం వల్ల మీరంతా కలుషితమై చెత్త చెదారంతో పిచ్చి మొక్కలతో నిండి సాగు నీరు చివరి ఆయకట్టు వరకు చేరడం లేదు ప్రతి ఏటా చెత్తాచెదారం పిచ్చి మొక్కలను తొలగించడానికి ఇరిగేషన్ అధికారులు లక్షలు వెచ్చిస్తు న్నారు. డ్రైనేజీ ప్రక్షాళన కోసం పాలన అధికారి పర్యవేక్షించారు ఇప్పటికీ వరకు ఇలాంటి పనులు చేపట్టలేదు. గ్రామం లో నూతన మురికి కాలువలు సిసి రోడ్లు పనులు ఉన్నప్పటికీ కాలువపై ఆఫ్ కిలోమీటర్ వరకు సిసి రోడ్ పోయడంపై ప్రజలు మాట్లాడుకుంటు



న్నారు. సంబంధిత ఇరిగేషన్ డిఈ రవికుమార్ వివరణ కోరగా కాల్వపైన సిసికి ఇలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక సదస్సుకు

# జిల్లా సైన్స్ అధికారి ఎంపిక : డి.ఇ.ఓ డి. మాధవి

**చురకలు ప్రతినిధి కమాన్పూర్ మరి ఫిబ్రవరి 26 :** జాతీయ వైజ్ఞానిక దినోత్సవంను పురస్కరించుకుని రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక సదస్సుకు జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు(కన్నాల పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు) ఎంపికైనట్టు డి.ఇ.ఓ డి.మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు శుక్రవారం నాడు ఎస్.సి.ఈ.ఆర్.టిలో నిర్వహించే వైజ్ఞానిక సదస్సుకు హాజరు కావాలని డి.ఎస్.ఓకు ఆహ్వానం అందినట్లు తెలిపారు."సైన్స్ ఇన్ అవర్ వరల్డ్" ప్రధాన ఇతివృత్తంతో ఈ ఏడాది సదస్సు జరుగుతుండగా 'విజ్ఞాన శాస్త్ర విద్యలో ప్రమాణాలు పెంచేందుకు శాస్త్రీయ మార్గాలు' అనే ఉప అంశంలో డి.ఎస్.ఓ తన పరిశోధనా పత్రంను సమర్పించనున్నారు.గతంలో జిల్లాలో వరుసగా రెండేళ్ల పాటు నిర్వహించిన సంచార ప్రయోగశాల కార్యక్రమం ద్వారా జరిగిన కృత్యాధార బోధనలోని పలు అంశాల ఆధారంగా ఈ పత్రంను రూపొందించినట్లు తెలిపారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్నత పాఠశాలల నుండి స్కూల్ అసిస్టెంట్ ఒక్కరే ఈ సదస్సుకు ఎంపిక కావడం పట్ల జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి, సమగ్ర శిక్ష సమన్వయకర్తలు పి.ఎం.షేక్, సి.హెచ్ మల్లేష్ గౌడ్,జి.కవిత, కన్నాల ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు జె.కమలాకర్ రావు,ఉపాధ్యాయ బృందం,సి.ఆర్.పి తదితరులు వేర్వేరు ప్రకటనల్లో అభినందనలు తెలిపారు.ఈ



సారి ప్రతి జిల్లా నుండి నలుగురేసి విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు సదస్సుకు ప్రత్యేకంగా హాజరవుతుండగా జిల్లా నుండి కె.జగదీశ్వర్ రెడ్డి,వి.రజిత, ఎస్.కృష్ణ మోహన మూర్తి,జి.దేవేందర్ లు డి.ఎస్.ఓ వెంట పాల్గొనున్నారు.

# ఎల్లారెడ్డిపేట మండలంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**-కన్నుల పండగగా శివపార్వతుల కళ్యాణం**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 26 :** ఎల్లారెడ్డిపేట మండలం లో మహాశివరాత్రి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పురాతన శివాలయంలో ఆలయ పూజారి రాచర్ల హనుమాన్ల శర్మ,శ్రీ మార్కండేయ స్వామి ఆలయంలో ఉమా శంకర్ పంతులు, శ్రీ ఆంజనేయ



స్వామి ఆలయంలో గ్రామ పురోహితు లు రాచర్ల దయానంద్ శర్మ, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి టెంపుల్ లో ఆలయ ప్రధాన అర్చకులు మధు గుండయ్య శర్మ,అక్క పెల్లి శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో బుగ్గ వాసు శర్మ ఆధ్వర్యంలో నారాయ ణపూర్ శివాలయంలో పురోహితులు దయనంద్ శర్మ ఆధ్వర్యంలో మహా శివరాత్రి సందర్భంగా గణపతి నవగ్రహ పూజ అర్చన,హారతి,పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు, శివ పార్వతుల కళ్యాణము కన్నుల పండుగగా జరిగాయి.కళ్యాణం సందర్భంగా మహిళలు ఒడిబియ్యం పోసే కార్యక్రమాలలో పాల్గొని మంగళ హారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. మహాశివరాత్రి సందర్భంగా కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామస్తులు మహిళలు దర్శించుకున్నారు.

## కోటిలింగాలలో భక్తులకు మజ్జిగ,తాగునీరు వితరణ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 26 :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వెల్గటూర్ మండలం కోటిలింగాల గోదావరి పుణ్యస్నానాలతో పాటు శ్రీ పార్వ తి కోటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు వైశ్య వికాస వేదిక అధినేత,తెలంగాణ ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి కాచం సత్యనారాయణసౌజన్యం తో తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తాబుధవారం భక్తుల కు మజ్జిగ ప్యాకెట్లు, తాగునీరు పంపిణీ చేసిభక్తిచాటుకున్నారు. తాగునీరు,మజ్జిగ వితరణ చేసి న కాచం సత్యనారాయణ కు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో శివరాత్రి సంబరాలు

**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 26 :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటీనేజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సంబరాలను నిర్వహించారు.బుధవారం ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు దుబ్బరాజన్న, వేములవాడ ఆలయాల పరిధిలో భక్తుల సౌకర్యం కోసం చలి వేంద్రాలు ఏర్పాటు చేసి భక్తులకు మజ్జిగ,మంచినీటి బాటిల్స్ ను,అరటి పండ్లను అందజేశారు.దుబ్బ రాజేశ్వర స్వామికి,వేములవాడ రాజ రాజేశ్వర స్వామికి రాష్ట్రంలో ఉన్న వయోవృద్ధులను వారి పిల్లలు ఆదరించేలా చూడాలని,వారి కుటుంబాలు ఆయురారోగ్యాలతో జీవించేలా చూడాలని పూజలు చేశారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు,కొయ్యడ సత్యనారాయణ,దేవేందర్ రావు,నారాయణ,కుంటాల కిషన్,కొలుగూరి మధుసూదన్ రావు,పబ్బా శివానందం,రాజ్ మోహన్,లక్ష్మీ నారాయణ, అల్లూరి బాపు రెడ్డి,ఒజ్జల బుచ్చిరెడ్డి,సౌడాల కమలాకర్,వెల్ముల ప్రభాకర్ రావు,రాధ,విజయ లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ఆదివరాహస్వామి కళ్యాణం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, ఫిబ్రవరి 26 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభూ ఆదివరాహస్వామి క్షేత్రం ఆవరణలోని కళ్యాణ మండపంలో స్వామి వారితో భూదేవి, శ్రీదేవి ల కళ్యాణ వేడుక బుధవారం కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి వారి శ్రవణ నక్షత్రం రోజున ప్రతి నెలలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మాస కళ్యాణం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శివరాత్రి పర్వదినం రోజున ఆదివరాహస్వామి కళ్యాణ కార్యక్రమం ప్రత్యేకతను సంతరించుకుంది. స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని వేద మంత్రాలతో సంప్రదాయ పద్ధతిలో పురోహితులు రామానుజం, హర్షలు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ వేడుకలో పాల్గొన్న భక్తులకు స్వామి వారి శేష వస్త్రాలు, తాళంబ్రాళ అంక్షింతలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి కళ్యాణ వేడుకలో అధిక సంఖ్యలో భక్తజనులు పాల్గొన్నారు.

# బండీ.. నువ్వు దేశానికి మంత్రివా లేక ఒక వర్గానికా..?

**-గుజరాత్లో 70ముస్లిం తెగలకు ప్రధాని మోడీ బీసీ రిజర్వేషన్లను కల్పించామని చెప్పిన విశ్వాసం లేదా**

**-ముస్లింల పేరు ఎత్తకుంటే బిజెపిది.. బండి సంజయ్ ది దుకాణం బంద్**

**-ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**



**చురకలు విలేఖరి,కరీంనగర్, ఫిబ్రవరి 26 :** ప్రజాస్వామ్యంపై పట్టింపు లేకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఒక వర్గాన్ని సంతృప్తి పరచడం కోసం మరో వర్గాన్ని బాహాటంగా తన రాజకీయ ప్రయోజనం కోసం మరొక వర్గాన్ని విమర్శిస్తూ, ఎంపీగా గెలిచి ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాలు పట్టించుకోకుండా, గాలికి వదిలేసిన బండి సంజయ్ కేంద్రమంత్రిగా కొనసాగడం దురదృష్టకరమని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఒక ప్రకటనలో విమర్శించారు. బండి సంజయ్ అసలు ఈ దేశానికి మంత్రినా, లేక ఒక వర్గానికి పెద్దనా అర్థం కాని దుస్థితి దాపరించిందన్నారు. 2022లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ లోని 70 ముస్లిం ఉపకులాలను పస్మాంద ముసల్మాన్ అనే పేరుతో వెనుకబడిన ముస్లింల తెగలను ఓబీసీలో చేర్చామని దీనిని నేను ప్రచారం ఎక్కడ చేసుకోలేదని బాహాటంగా జాతీయ న్యూస్ ఛానల్ అయినటువంటి ఏఎన్ఐ కి ఇంటర్వ్యూ ఇచ్చారని గుర్తు చేశారు. భారతదేశంలో అణగారిన వర్గాల కంటే అధ్వాన్నమైన పరిస్థితుల్లో దారిద్ర రేఖకు దిగువన ముస్లింలు బ్రతుకు జీవనం వెల్లదీస్తున్నారని విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో ముస్లింలు తీవ్రంగా వెనుకబాటుతనానికి గురయ్యారని రాజేందర్ సచార్ కమిటీ నివేదిక స్పష్టం చేస్తుందన్నారు. బీసీలలో వెనుకబడిన ముస్లింలను కలపడం అంటే మత ప్రాతిపదికన కల్పించిన రిజర్వేషన్లు కావని అట్టడుగు వర్గాల వారి విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా కల్పించిన అటువంటి హక్కు అన్నారు. గత కొద్ది రోజులుగా బండి సంజయ్ బీసీలలో ముస్లింలను కలపద్దని ఒకే పల్లవి ఎత్తుకున్నారని దీంతో నీకు తిరిగి రాష్ట్ర అధ్యక్ష పదవి రాదని ఎద్దేవా చేశారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన వ్యక్తి ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైనటువంటి పదవిలో కొనసాగుతూ భిన్నత్వంలో ఏకత్వమైనటువంటి ఈ దేశంలో ఉన్నటువంటి ప్రతి పౌరుడు ప్రభుత్వంలో కొనసాగుతున్న మంత్రులకు ఒకే రకమైన ధోరణితో చూడాలి తప్ప ఒక వర్గాన్ని సంతృప్తి పరచడం కోసం తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో బిజెపిని అధికారంలోకి తీసుకురావడం కోసం కేవలం ముస్లింలను టార్గెట్ చేస్తే బండి సంజయ్ కళ నెరవేరదన్నారు సమాజంలోని ప్రతి అట్టడుగు వర్గం అభివృద్ధి చెందాలనే ప్రణాళికతో ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా తాము గెలిస్తే ఏం చేస్తామో చెప్పాలి కానీ పొద్దస్తమానం బండి సంజయ్ ముస్లింల మీద పడి అరవడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను ఆమోదించిన తర్వాత పార్లమెంట్కు బీసీ రిజర్వేషన్ల బిల్లును పంపిస్తే ఆమోదించకుండా ఉండటానికి ముస్లింలను సాగుగా చూపెట్టి కుట్ర జరుగుతుందన్నారు దీంతో పూర్తిగా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు అన్యాయం చేయడానికి బిజెపి పూనుకుందని స్పష్టం అవుతుందన్నారు ఎన్ని రోజులు లేనటువంటి రాద్ధాంతం ఇప్పుడు ముస్లిం రిజర్వేషన్లపై అమాంతం ఆకాశముడి పద్దట్లు బండి సంజయ్ కి కలలో ఏదో అద్భుతం జరిగినట్లు కనిపించడం దీనిని ప్రజలపై మత వైశమ్యాల పరంగా బలవంతంగా రుద్దడం ఇది యావత్తు బీసీ సమాజం గుర్తుతెరగాలన్నారు పార్లమెంట్లో బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదించకుంటే చాలామంది బీసీలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు బండి సంజయ్ అన్నట్లు ముస్లింల రిజర్వేషన్ శాతం ఎంత ఉంది మెజారిటీగా బీసీలకు వచ్చే రిజర్వేషన్ ఎంత ఉందో ఇందులో ఎవరు ఎవరికి నష్టం చేయబోతున్నారు యావత్తు బీసీ సమాజం ఆలోచన చేయాలని కోరారు. బిజెపి పార్టీకి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ ప్రభుత్వం ఆమోదించాక బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్లో ఆమోదించేట్లు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ధర్మపురిలో వైభవంగా శివరాత్రి వేడుకలు

**రామ కిష్టయ్య సంగన భట్ల**



దక్షిణకాశిగా, హరిహర క్షేత్రంగా, రాష్ట్రంలో మిగుల ప్రాచుర్యం పొందిన సనాతన సాంప్రదాయాల సిరిపైన పవిత్ర గోదావరి నదీ తీరస్థ తీర్థ మైన ధర్మ పురి క్షేత్రంలో మహా శివ రాత్రి ఉత్సవ వేడుకలు అత్యంత వైభవోపేతం గా జరిగాయి. మున్నెన్నడూ లేని విధంగా, పర్వదిన సందర్భంగా బుధవారం సుదూర ప్రాంతాలనుండి ఏతెంచిన అశేష భక్తజన సందోహంతో, సనాతన క్షేత్రం అపర కైలాస పురియై అలరారింది. రాష్ట్రం లోని సుదూర ప్రాంతాలనుండి తరతరాల వారసత్వ ఆచరణలో భాగంగా, కైలాస నాథుని దర్శనార్థం ప్రత్యేక ప్రయివేటు వాహ నాలలో, మంగళ వారం రాత్రి నుండే క్షేత్రానికి చేరుకున్న భక్తులు, యాత్రి కులు గురు వారం ఉదయాత్పూర్వం నుండి పవిత్ర గోదావరిలో మంగళ స్నానాలు ఆచరించారు. శ్రీరామలింగే శ్వర, అక్కపెల్లి రాజేశ్వర, మార్కండేయ, గౌతమేశ్వ రాలయాలలో మరియు శివ పంచాయతనాల ముందు దైవదర్శనార్థం బారులుతీరి వేచి ఉండి భక్తి శ్రద్ధలతో అభయంకరుడు, అభిషేక ప్రియుడైన శంకరునికి ప్రత్యేక పూజలొనరించారు. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు స్థాపించిన రామలింగేశ్వరునికి ఉదయాత్పూర్వంనుండే మహన్యాస పూర్వక ఏకా దశ రుద్రాభిషేకం, సహస్రాభిషేకం, సకృతావర్తన, సహస్ర నామార్చన, అష్టోత్తర, అన్న పూజాది ప్రత్యేక కార్యక్ర మాలను విధివిధానంగా నిర్వహిం చారు. దేవస్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో, దేవస్థానం వేద పండితులు బొజ్జా రమేశ్ శర్మ, ముత్యా ల శర్మ, ఆలయ అర్చకులు దేవళ్ళ విశ్వనాథశర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, స్థానిక వేదపండితులచే శ్రీరామ లింగే శ్వరాలయంలో సామూహిక రుద్రాభిషే కాలు, మంత్రపుష్ప నీరాజనాది అర్చన లు, విధివిధాన పూజలు గావించారు. అత్యధిక సంఖ్యలో ముత్తయి దువలు శివాలయంలో ప్రత్యేక చండి ప్రదక్షిణలు ఆచరించారు. మండలంలో పలు గ్రామాలలో ఉత్స వాలు నిర్వహించిన కారణంగా, తగిన సంఖ్యలో లేక, పోలీ సుల సహకారం కొరవడి, ఒకదశలో రద్దీ క్రమబద్ధీకరణ దేవస్థానం సిబ్బంది కి తలకు మించిన భారంగా మారింది. క్షేత్ర సమీపస్థ అక్కపెల్లి రాజేశ్వర స్వామి ఆలయంలో దేవస్థానం అర్చకులు ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, సీపతి సత్య నారాయణ నేతృత్వంలోని ఉత్సవ కమిటీ సభ్యులఆధ్వర్యంలో వేద పండి తులచే, ప్రత్యేక పూజాది క్రతువులు నిర్వహించారు. పండితులు శివ మహాత్మ్యలను వివరించారు.స్థానిక పురపాలక సంఘం , కమిషనర్, మేనేజర్ ఆధ్వర్యంలో భక్తులకు త్రాగునీటి, విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేయగా, ఆర్యవైశ్య, వర్తక సంఘం అధ్యక్షులు మురికి శ్రీనివాస్, చౌదారపు సతీష్, జక్కు రవీందర్, రాజేందర్, శంకరయ్యల నేతృత్వంలో, మున్సిపల్ కార్యాలయ నంది విగ్రహ కూడలి నుండి, అలాగే కౌన్సిలర్ జక్కు పద్మ రవీందర్ పక్షాన అక్కపెల్లి రాజేశ్వరాల యానికి వాహనాలను ఉచితంగా ఏర్పాటు చేసి, ప్రయాణ సౌకర్యాలు కల్పించి, ప్రశంసాపాత్రులైనారు. గోదావరీ తీరస్థ మార్కండేయ మంది రాన పద్మశాలి సేవాసంఘం ఆధ్వర్యం లో బిల్వపత్ర, ప్రత్యేక పూజలొనరించా చారు. ఊహించని రద్దీ పెరిగి, దేవాలయ రోడు భక్తులతో నిండి, పోలీసుల కొరతతో రద్దీ క్రమబద్దీకరణ కష్ట సాధ్యమైంది. ధర్మపురి పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.

**అపర కైలాస పురియై అలరారిన ధర్మపురి**

దక్షిణ కాశిగా, హరిహర క్షేత్రంగా, నవనారసింహ క్షేత్రాలలో నొకటిగా, గంభీర గౌతమీ తటమున వెలసి, వరదాయిగా, భక్తి ముక్తి ప్రదాయినిగా, నిత్య భక్తజన సందడితో అలరారుతున్న ధర్మపురి క్షేత్రం, శివరాత్రి ఉత్సవ వేడుకల సందర్భంగా, అపర కైలాస పురియై అలరారింది. రాష్ట్రంలోని మారుమూలల నుండేగాక, రాష్ట్రేతర సుదూర ప్రాంతాల నుండి సనాతన వారసత్వ ఆచారంలో భాగంగా దైవ దర్శ నాభిలాషులై ఏతెంచిన భక్తజన బృందగానాలు, భగ వన్నామ స్మరణలు, జయజయధ్వనాలు, మంగళవా ద్యాలు, విధివిధాన వేదోక్త పూజలు, భక్తి సంగీతాలు మమేకమై క్షేత్రంలో భక్తి పారవశ్యం అంబరాన్ని చుంబించింది. పిల్లాపాపలతో, నెత్తిన మూటాముల్లె లతో, పవిత్ర గోదావరి స్నానాలాచరిం చి, దర్శనాలు చేసుకుని, తమ మొక్కులు చెల్లించడానికి ఒక రోజు ముందు రాత్రినుండే ఏతెంచిన భక్తుల, యాత్రికులతో ప్రాచీన క్షేత్రం అశేష జన సంద్రమైంది.ప్రధాన రహదారి నిండి పోయి రాక పోకలు స్తంభించిన వేళ, క్యూలైన్లను శివాలయం వైపుకు మళ్ళించ చే చర్యలు చేపట్టడం శక్తికి మించిన భారమైంది. రద్దీని క్రమబద్దీకరించడం లో తీవ్ర వైఫల్యం నెలకొంది.

## నల్లగొని వీరయ్య మృతి పార్టీకి తీరనిలోటు

**-ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్**



**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 26 :** వీణవంక మండల పరిధిలోని ఎలుబాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లగొని వీరయ్య గుండెపోటుతో మృతి చెందడంతో స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అంత్యక్రియల్లో పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి భరోసా కల్పించి మనో ధైర్యాన్ని చేకూర్చారు. పాడె మోసారు. వీరి వెంట మండల నాయకులు చింతల శ్యామం సుందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శీలం సురేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేటి మహేష్ ,మండల అనిల్ రెడ్డి ,కిషోర్ ,తిరుమలేష్ నలగోని సతీష్ గద్దం కుమార్ ఉమ్మడి సందీప్ రంజిత్ రెడ్డి శ్రీకాంత్ బొంకురి కుమార్ పంజాల అరవింద్ సుమన్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆది వరాహస్వామి మాజీ డైరెక్టర్‌కు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 26 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి మాజీ డైరెక్టర్ భూపల్లీ జ్యోతిని స్వామి క్షేత్రంలో బిట్ బిట్ డాన్స్ అకాడమీ వారు ఘనంగా సన్మానించారు. ఆదివరహా స్వామి క్షేత్రంలో శివరాత్రి పురస్కరించుకొని బిట్ బిట్ డాన్స్ అకాడమీ వారు డ్యాన్స్ పోటీలను క్షేత్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జూపల్లి జ్యోతిని శాలువాతో సత్కరించి మెమెంటో అందజేయడం జరిగింది. కార్యక్రమానికి జ్యోతి పూర్తిగా సహాయ సహకారాలు అందించారు. దీంతో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పులిపాక దేవా, దాసరి రామస్వామి, జబ్బార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభం అయిన నక్క రాజు గాన స్వరాభిషేకం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల ఫిబ్రవరి 26 :** జగిత్యాల లోని వాణి నగర్ లోని అతి పురాతనమైన జవ్వాజి పుల్లయ్య శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయంలో డా.నక్క రాజు బుధవారం ఉదయం గంటలు 9-22 నిమిషాలకు 24 గంటల నిర్విరామ గాన స్వరాభిషేకాన్ని ప్రారంభం చేశారు. వేద పండితులైన నంబి వాసుదేవా చార్యులు, ఆలయ అర్చకులు రఘు, తదితరులు ఈ కార్యక్రమాన్ని ఆశీర్వచనం చేసి నక్క రాజును ఘనంగా సత్కరించి ప్రారంభింప జేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు జవ్వాజి సందీప్, త్రిశూల్ యూత్ కమిటీ కార్యవర్గం, మాజీ కౌన్సిలర్ రేపల్లె హరికృష్ణ, డా.ఆనంద్, ఆధ్యాత్మిక ప్రముఖులు మర్రిపెల్లి సత్యం, దూడ జీవన్, బోయిని పెల్లి శ్రీధర్, ఎన్నం కిషన్ రెడ్డి, గద్దం రమేష్, కళాకారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోల్ బెల్ట్ ఏరియాలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ వంశీకృష్ణ**
**-గోదావరి నదిలో భక్తుల పుణ్యస్నానాలు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 26 :** మహాశివరాత్రి పర్వదిన వేడుకలు సింగరేణి కోల్ బెల్ట్ ఏరియాలో అత్యంత ఘనంగా జరిగాయి. శివాలయాల్లో శివలింగాలను వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు. బుధవారం తెల్లవారుజాము నుండే పారిశ్రామిక ప్రాంతాల్లోని శివాలయాల్లో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు అభిషేకాలు చేశారు. శతాబ్దాల చరిత్ర కలిగిన జనగామ గ్రామంలోని త్రిలింగేశ్వర రాజరాజేశ్వర స్వామి ఆలయంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ దంపతులు అభిషేకం నిర్వహించారు.శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు.అదేవిధంగా పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ త్రిలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుండి వేలాది సంఖ్యలో త్రిలింగేశ్వర స్వామి ఆలయానికి చేరుకొని మొక్కలు చెల్లించుకున్నారు. భక్తుల సౌకర్యం రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతాల్లోని శివాలయాలు భక్తుల రద్దీతో కనిపించాయి.కోరిన కోర్కెలు తీర్చుతూ.. భక్తులకు కొంగు బంగారాన్ని అందిస్తున్న బోలాశంకరుడుని హర హర మహాదేవ.. అంటూ భక్తిప్రపత్తులతో కొలిచేందుకు అందరూ బుధవారం తెల్లవారుజామున స్నానాలు చేసి ఆదిదంపతులను దర్శించుకునేందుకు శివాలయాల వద్ద భక్త జనం బారులు తీరారు.నగరంలోని ఆలయాలను విద్యుద్దీపాల అలంకరణలతో అందంగా ముస్తాబు చేశారు.శివరాత్రి పర్వదినం రోజున అత్యధిక శాతం భక్తులు వారి ఇంటి వద్ద జాగరణ ఉంటారు. శివాలయాల్లో భక్తులు ఉదయం నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోదండ రామాలయం ఏరియాలోని శివాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.ఉదయం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ దంపతులు ఆలయంలో శివునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. రామగుండం ప్రజానీకం ఎప్పుడు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుతూ ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ సతీమణి మనాలి ఠాకూర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పవర్ హౌస్ కాలనీలోని శివాలయంలో శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి.శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే జాగాహారణలకు భక్తులు వారి వారి ఇండ్లలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతి భక్తుడు పుణ్యస్మానాన్ని ఆచరిస్తాడు. అందుకు గోదావరి నదిలో వేలాది మంది భక్తులు పుణ్యస్నానాలను ఆచరించి అక్కడ నెలకొల్పిన ఎత్తైన బోలా శంకరుడు విగ్రహం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపల్లి మంచిర్యాల జిల్లాల సరిహద్దులను కలుపుతూ ఉన్న గోదావరి నది తీరంలో భక్తుల పుణ్య స్థానాలతో తీర ప్రాంతం కిటకిట లాడింది. గోదావరి నది వద్ద భక్తుల పుణ్యస్నానాల కోసం సింగరేణి యాజమాన్యం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శివరాత్రి సందర్భంగా గోదావరి నది వద్ద, శివాలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ నేతృత్వంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నిర్బంధ ఓటింగ్ విధానంతోనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది

భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం. ప్రజాస్వామ్యానికి మూల స్తంభం ఎన్నికల వ్యవస్థ భారత రాజ్యాంగం 326 ఆర్టికల్ ద్వారా కుల మత ప్రాంత లింగ జాతి బాషా అనే భేదం లేకుండా అక్షరాస్యులుకు నిరక్షరాస్యులకు 18 సంవత్సరాల వయస్సు నిండిన భారత జాతీయ పౌరులకు వయోజన ఓటు హక్కును కల్పించింది.

**ప్రపంచ రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పు ఓటుహక్కు**

ప్రపంచ రాజకీయ చరిత్రలో ఓటు హక్కు గొప్ప విప్లవాత్మకమైన మార్పు అభివృధి చెందిన దేశాల కంటే ముందే మన దేశంలో వయోజన ఓటు హక్కును భారత రాజ్యాంగం కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది.ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాయాన్ని పరిపుష్టం చేసే అవకాశం పౌరులందరికీ కల్పించింది. ఐదేళ్లకు ఒక సారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వియోగించుకోవడంతో పాటు తాము కోరుకున్న పాలనను ప్రజలే తెచ్చుకోవచ్చు మన భవిష్యత్తు మన చేతిలోనే ఉంది అన్న విషయాన్ని ఓటు చాటుతుంది. ఓటు రూపములో భవిష్యత్తుకు మనమే బాట వేసుకునే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించింది.ఓటు అనే రెండు అక్షరాలు దేశ చరిత్రను మార్చివేస్తుంది. ప్రభుత్వాలను కూలదొస్తుంది. ఓటు తూటా కంటే గొప్పది.ఓటు హక్కు వజ్రాయుధం ఓటు హక్కును వినయోగించు కోవడం ప్రజల ప్రధాన కర్తవ్యం.ఓటు హక్కుపై విస్తృత ప్రచారం చెయ్యాలి కుల మతాలకు అతీతంగా



ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ఓటుహక్కు వినియోగం సార్వత్రిక ఎన్నికలు**

భారత దేశములో 2023 జనవరి 1 నాటికి నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 95 '50 '25'694 చేరింది. దేశంలో జనభాతో పాటు ఓటర్ల సంఖ్య పెరుగుతుంది.ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచటానికి ఎన్నికల కమిషన్ తీసుకున్న చర్యలు పోలింగ్ శాతం పెంచడంలో విపలమైనాయి.ఓటర్లలో 3 వ వంతు పోలింగ్ కు దూరంగా ఉంటున్న స్థితి కొనసాగుతుంది.దేశంలో 1951 నాటికి నమోదైన ఓటర్ల సంఖ్య 68 కోట్లు 2023 నాటికి 94.50 కోట్లకు పెరిగింది.యువకులు పట్టణ నగర ప్రాంతాలలో ఓటర్లు పోలింగులో పాల్గొనడం లేదు.గత లోకసభ సార్వత్రిక ఎన్నికల్లో 3 వవంతు ఓటర్లు పోలింగుకు దూరంగా ఉన్నారని ఎన్నికల కమిషన్ పేర్కొవడం గమనార్హం దేశములో 1951 లో నమోదైన ఓటర్లు 17.32 కోట్లు వుండగా 45.57 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. దశాబ్దాలుగా దేశంలో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిన ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల సంఖ్య పెరుగుక పోవడం శోచనీయం.1957 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య19.37 కోట్లు ఉండగా అందులో 47.74 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నరు.ఓటర్ల పోలింగ్ శాతాన్ని 75 శాతానికి పెంచటానికి ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తుంది.2014 లో దేశంలో నమోదైన ఓటర్ల సంఖ్య 83.4 కోట్లు పోలింగ్ శాతం 66.44 వుంది.2019 లో లోకసభకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 91.2 కోట్లు పోలింగ్ శాతం 67.4. శాతం మించలేదు.2019 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 30 కోట్ల మంది పోలింగ్ బూతుకు వెళ్లలేదని ఓటు హక్కు వినియోగించుకోలేదని ఎన్నికల కమిషన్ నిర్ధారించింది.పట్టణ నగర ప్రజలు యువకులు విద్యావంతులు వలస కార్మికులు ఓటువేయని వారిలో ఉన్నారని తేలింది.ఇటీవల హిమాచల్ ప్రదేశ్ గుజరాత్ అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో పట్టణ ప్రజలు పోలింగ్ లో పాల్గొనకుండా వున్న ఉదాసీన వైఖరిని ఎన్నికల కమిషన్ గుర్తించింది.

**ఉన్న చోటే ఓటు హక్కు వినియోగం రిమోట్ ఓటింగ్ విధానం**

స్వరాష్ట్రములో ఓటరుగా నమోదైన వారు వివిధ కారణాల వల్ల వేరువేరు చోట్లకు వలస వెళ్లిన క్రమములో ఓటు హక్కు వినియోగించుకునే స్థితిలో లేరు వారి కొరకు రిమోట్ ఓటింగ్ విధానం నూతన సాంకేతికతను ఎన్నికల కమిషన్ ప్రతిపాదించింది. వినూతనమైన కమ్యూనికేషన్ వ్యూహాల మీద ఎన్నికల కమిషన్ దృష్టిపెట్టింది.

**రాజకీయ ఏకాభిప్రాయం**

రిమోట్ ఓటింగ్ విధానం మీద దేశములో వున్న జాతీయ ప్రాంతీయ పార్టీలు ఉప ప్రాంతీయ పార్టీల ఏకాభిప్రాయం కావాలి. ఎన్నికల కమిషన్ ప్రతిపాదించిన సంస్కరణలకు ఇచ్చిన సూచనలకు రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసిన సంఘటనలు చాలా తక్కువగా ఉన్నాయి.

**ప్రస్తుతం తెలంగాణలో ఓటర్ల వివరాలు**

పురుషులు 15048250 స్త్రీలు 14924718 థర్డ్ జెండర్.1951ఎన్ ఆర్ ఐ 2740 రక్షణ రంగములో పనిచేసే సేవారంగం 15282 మొత్తం 2 99 92941 వున్నారు. ఓటర్లను తమ ఓటు హక్కు వినియోగం మీద పోలింగ్ బూతుల వారిగా అవగాహన చైతన్యం కలిగించాలి.ఎన్నారై ఓటర్లు ఆన్లైన్ ఓటింగ్ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో 2.2 కోట్ల మందికి పైగా ఎన్ 'ర్ ' ఐ ఓటర్లు ఉన్నట్లు అంచనా వీరికి త్వరలో ఒక చట్టం తేవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

**(ఫిబ్రవరి 27న తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీఎన్నికలకు పోలింగ్ జరుగుతున్న సందర్భంగా రాసిన వ్యాసం)**

**నేదునూరి కనకయ్య**
**ఫ్రీలాన్స్ రైటర్' రచయిత**
**అధ్యక్షులు**
**తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం**
**తెలంగాణ వికాస వేదిక**
**హైదరాబాద్ 9440245771**

# బిసిల చాంపియన్ శివశంకర్

**-బిసిల పక్షపాతి శివశంకర్**
**-ఫిబ్రవరి 27... మాజీ కేంద్రమంత్రి శివశంకర్ వర్ధంతి**



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

తామే వెనకబడిన తరగతుల వారికి నాయకులమని, తోటి వారి అభ్యున్నతే తమ ఏకైక లక్ష్యమని చాలా మంది వకాలతా పుచ్చుకుని, ఎన్నికల్లో, లేదా పదవులు పొందడంలో బిసి కార్డులను ఉపయోగించుకుని, తీరా పదవులు పొందాక, లక్ష్యాన్ని నిర్లక్ష్యం చేయడం సర్వసాధారణం. కానీ అలాకాక తాము పొందిన పదవుల ద్వారా బిసిల అభివృద్ధికి పాటుపడిన వారు బహు అరుదుగా కనిపిస్తారు. అలా బీసీల అభివృద్ధికి తోడ్పడిన వాళ్లలో పుంజాల శివ శంకర్ గారు మొదటి వరుసలో ఉంటారు.కింది స్థాయి నుంచి ఎదిగి నాయకులూ అయ్యే వారు చాల మంది ఉంటారు, కాని ఒక బలహీన వర్గాలకుటుంబంలో అది కూడా ఒక పేద కుటుంబంలో పుట్టి దేశ రాజకీయలను ఒక దశాబ్దం పాటు శాసించే స్థాయికి ఎదగటం, అది కూడా ఇందిరా గాంధీ లాంటి శక్తిశాలికి కుడి భుజంలాగా ఉండటం, ఇందిర, రాజీవ్ అధికార నివాసాలకు పక్కనే ఎప్పటికీ ఇల్లు ఉండటం ఒక్క శివశంకర్ కే సాధ్యమైంది. బలహీన వర్గాల నాయకుడిగా పేరున్న శివశంకర్ తెలంగాణ మూన్నూరు కాపు కులానికి చెందిన నాయకుడు.1929, ఆగస్టు 10న హైదరాబాద్ సమీపంలో ని మామిడి పల్లిలో ఆయన జన్మించారు. శివశంకర్ మెట్రిక్యులేషన్ వరకు హైదరాబాద్ లో చదివి ఆ తర్వాత చదువుకు ఇంట్లో ఇబ్బందులు ఏర్పడడముతో తన అన్నతో కలిసి పంజాబ్ కు వెళ్లి, కూలి పనులు చేస్తూ కొన్ని సందర్భాలలో తిండిలేక మజ్జిగ తాగుతూ, పల్లీలు తింటూ చదువుకుంటూ అమృత్ సర్ హిందూ కాలేజీ నుండి బీ.ఏ.పూర్తి చేశారు. తర్వాత ఉస్మానియా యూనివర్శిటీ నుంచి ఎల్ ఎల్ బి పూర్తి చేశారు.న్యాయ శాస్త్రాల్లో, ఇంగ్లీష్ భాషలో మంచి పట్టుగల శివశంకర్ హైదరాబాద్ లో న్యాయవాదిగా ప్రాక్టీసును ప్రారంభించి పేదల బడుగు బలహీన వర్గాల కేసులను ఉచితంగా కోర్టులలో వాదించేవారు. మంచి సమర్థుడైన న్యాయవాదిగా పేరు తెచ్చుకొని సిటీ సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్ కార్యదర్శిగా, 1956లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడిగా పని చేశారు.1972లో ఆంధ్రప్రదేశ్ లో వెనుకబడిన తరగతులకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఆ తర్వాత అనంతరామన్ కమిషన్ ప్రభుత్వానికి సూచనలు చేస్తూ బీసీ కులాలకు 30% రిజర్వేషన్లు ప్రతిపాదించింది. దీనిపై ఏపీ హైకోర్టులో 110 రిట్ పిటిషన్లు దాఖలయ్యాయి, అప్పుడు బీసీలకు 30% రిజర్వేషన్లు చెల్లవని హైకోర్టు తీర్పునివ్వగా... నాటి జేఏసి తరపున శివశంకర్ సొంత ఖర్చుతో 18 నెలలు ఢిల్లీలో ఉండి సుప్రీం కోర్టులో బీసీ రిజర్వేషన్లను గెలిపించుకొని తిరిగి వచ్చారు. 1974 నాటికి చిన్న వయసులోనే ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ జడ్జిస్థాయికి ఎదిగారు. ఆంధ్రప్రదేశ్ లోని న్యాయ వ్యవస్థలో ఒకే కులానికి చెందినవారు ఆధిపత్యం వహిస్తూ సీనియారిటి ప్యానల్ లో మిగతా వారిని పరిగణన లోకి తీసుకోక పోవడం గమనించి తను ప్రభుత్వ న్యాయమూర్తి పరిధిలో పేదల బడుగు బలహీన వర్గాల తరపున పోరాటం చేయలేక పోతున్నానని ఏకంగా ఉద్యోగానికి రాజీనామా చేశారు. చదువుకోవడమంటే ప్రభుత్వ ఉద్యోగం సాధించడము సమాజాన్ని పట్టించుకోకుండా వ్యక్తిగత ఎదుగుదలే ముఖ్యంగా భావించే నేటి తరానికి సమాజం కోసం హై కోర్ట్ జడ్జి స్థాయి ఉద్యోగాన్ని వదులుకోవడము ఆయన చిత్తశుద్ధికి, త్యాగ నిరతికి నిదర్శనం.హై కోర్టు జడ్జిగా రాజీనామా చేసి హైకోర్టు, సుప్రీం కోర్టులల్లో న్యాయ వాదిగా ప్రాక్టీసు చేస్తూ అన్ని వర్గాలకి సామాజిక న్యాయం విషయములో అధ్యయనం చేస్తుండే వారు.ఆయన మొదటి సారిగా 1977 లో ఇందిరాగాంధీని కలుసుకున్నా తమ అపార న్యాయ విజ్ఞానంతో ఆమె మనసు చూరగొనడమే కాకుండా అతితక్కువ కాలంలో ఆమెకు అత్యంత సన్నిహితుడయ్యారు.1974-75లో ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయమూర్తిగా ఉన్నారు. 1977 లో ఎమర్జీన్సీ తర్వాత ఆయన ఇందిగా గాంధీకి న్యాయవాదిగా కూడా ఉన్నారు. 1979లో సికిందరాబాద్ నుంచి లోక్ సభకు ఎన్నికయ్యారు. ఆ నియోజకవర్గం నుంచి 1980 లో రెండో సారి ఎన్నికయ్యారు. 1981లో ఇందిరాగాంది మంత్రివర్గంలో చాలా కీలకమయిన నాయకుడిగా ఉన్నారు.1985లో శివశంకర్ రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1993 దాకా రాజ్యసభలోనే కొనసాగారు. ఈ మద్యలో ఆయన విదేశీ వ్యవహారాల శాఖ, మానవ వనరుల శాఖ మంత్రిగా పనిచేశారు. కొద్ది రోజులు ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ గా కూడా పనిచేశారు. 1988-89 లో రాజ్యసభ కాంగ్రెస్ పక్ష నాయకుడి గా ఉన్నారు. తర్వాత సిక్కిం, కేరళ వర్నర్ గా నియమితులయ్యారు. 1998లో తెనాలి నుంచి లోక్ సభ కు పోటీచేసి గెలుపొందారు.